## క్లుప్తంగా

### మర్యాదపూర్వకంగా..



మాజీ ఎంపీ మేకపాటిని సత్కరిస్తున్న ఖలీల్

నెల్లూరు(దర్గామిట్ట) : వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర ఇన్‌చార్జి ఎండీ ఖలీల్ అహ్మద్ మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇరువురిని నెల్లూరు డైకస్‌రోడ్డులోని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, షేక్.కరిముల్లా, నీలి రాఘవరావు, పాట్లూరి రామకృష్ణ ఆచారి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

### ఎంపీని కలిసిన ఉద్యోగ సంఘాల నేతలు



వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు

నెల్లూరు (దర్గామిట్ట): రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని డ్వామా, ఉద్యోగ సంఘాల నేతలు నగరంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు వెంకటేశ్వర్లు, గాయత్రిలక్ష్మి, సునీల్‌కుమార్, సత్యనారాయణ, నందకుమార్ ఉన్నారు.

### గరుడసేవ నేడు

నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో గురువారం సాయంత్రం 6.30 గంటలకు గరుడ సేవ పేట ఉత్సవం జరుగుతుందని దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈఓ డి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. భక్తులు విశేషంగా తరలిరావాలని కోరారు.

### విద్యుత్‌భవన్‌లో ట్రెయినీ కలెక్టర్



ట్రెయినీ కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్‌ఈ విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని విద్యుత్‌భవన్‌ను ట్రెయినీ కలెక్టర్ సంజన సింహ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఎస్‌ఈ విజయన్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆమె పలు విషయాల గురించి వారితో చర్చించారు. కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

నెల్లూరు(అర్బన్) : పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడీ, సిగరెట్ లాంటి వాటికి దూరంగా ఉండాలని, ఇవి పలు అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. ప్రపంచ నో స్మోకింగ్ డేను పురస్కరించుకుని నారాయణ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులు, రోగులకు ధూమపానం వల్ల కలిగే నష్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్వాసకోశ వ్యాధుల(పల్మనాలజిస్ట్) డాక్టర్ ప్రసన్న పూర్ణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల మంది మృతి చెందడం బాధాకరమన్నారు. నేటి యువత వీటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నారాయణ ఆస్పత్రి మానసిక వైద్యుల విభాగాధిపతి డాక్టర్ ఆనందరెడ్డి, మెడికల్ కళాశాల ఏఓ సందేష్‌రైకర్, ఏజీఎం ఎ.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### నారాయణలో క్విజ్ పోటీలు

నెల్లూరు(అర్బన్) : రామలింగాపురంలోని నారాయణ కాన్సెప్ట్ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన వారిని అభినందించారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ఏజీఎం రమణారెడ్డి, డీన్ నరేంద్ర, కో–ఆర్డినేటర్ ప్రసన్న, ప్రిన్సిపల్స్ వెంగళరావు, సోని, అకడమిక్ డీన్స్ రాఘవేంద్ర, వినీల్ పాల్గొన్నారు.

### గ్లకోమాపై అవగాహన

నెల్లూరు(అర్బన్) : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొగతోటలో గ్లకోమా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. స్మార్ట్ విజన్ ఐ ఆస్పత్రి డాక్టర్ రాజేంద్రరెడ్డి విచ్చేసి గ్లకోమాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌పీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, పాల్గొన్నారు.

# ఆమంచర్లలో ప్రగతి పరుగులు



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ : రూరల్ పరిధిలోని ఆమంచర్ల గ్రామ పంచాయతీలో ప్రగతి పరుగులు పెడుతోందని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయ కర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆమంచర్ల పంచాయతీలో రూ.1.16 కోట్ల చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇళ్ల స్థలాల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మన్నవరప్పాడు గ్రామంలో రూ.22 లక్షలతో సైడుకాలువ, శ్మశానవాటిక ప్రహరీ, సిద్ధవరపాడు గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన సైడు కాలువలు, సిమెంట్ రోడ్లు, అప్పయ్యకండ్రిగ గ్రామంలో రూ.14 లక్షలతో నిర్మించిన సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు, ఆమంచర్ల గ్రామంలో రూ.64.70 లక్షలతో నిర్మించిన సైడు కాలువలు, సిమెంట్ రోడ్లు, శ్మశానవాటిక ప్రహరీ, సాగునీటి బోర్లు, మోటర్లు తదితర అభివృద్ధి పనులను అతి తక్కువ కాలంలోనే నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయ కుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత జీవీఎస్ వెంకటేశ్వర్లు నాయుడు, ఎంపీపీ బి.విజయకుమార్, రూరల్ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రామశివారెడ్డి, జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు ఖాజావలి, సయ్యద్ మొబినా, పి.పద్మజాయాదవ్, వల్లభనేని రమణమ్మ, యూత్ నాయకులు వంశీ, సతీష్ పాల్గొన్నారు.

## తల్లీబిడ్డ సంరక్షణకు ప్రత్యేక చర్యలు



చిన్నారికి పౌష్టికాహారం అందిస్తున్న సీడీపీఓ

నెల్లూరు(వేదాయపాళెం) : రాష్ట్ర ప్రభుత్వం తల్లీబిడ్డ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నెల్లూరు అర్బన్ సీడీపీఓ అన్నపూర్ణమ్మ తెలిపారు. నవాబ్‌పేట సెక్టార్ పరిధిలోని నజీర్‌తోట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలను బుధవారం నిర్వహించారు. ముందుగా చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, కార్యకర్తలు రజని, ఉమా, సుదర్శన, గోపమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న చెన్నుడు

నెల్లూరు(బారకాసు) : ఇంటి పన్ను బకాయిల చెల్లింపుపై వడ్డీ మాఫీ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో ఈ నెల 31లోపు చెల్లించొచ్చని చెప్పారు. cdma.ap.gov.inలో చెల్లించేందుకు సైతం అవకాశం ఉందన్నారు. అనంతరం ఎస్‌ఈ సంపత్ కుమార్ మాట్లాడారు. కుళాయి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సమద్, రాజేశ్వరి, ఇన్‌స్పెక్టర్లు కృష్ణకిషోర్, కృపాకర్, చినబాబు, పెంచలయ్య, సునీల్, శ్రీనివాసులు, కృష్ణంరాజు, పద్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల అందజేత



నెల్లూరు(అర్బన్) : హెచ్ఐవీతో బాధపడుతున్న 50 మంది మహిళలు, పిల్లలకు 'నెల్లూరు ది నెట్‌వర్క్ ఆఫ్ ది పీపుల్ లివింగ్ విత్ హెచ్ఐవీ ఎయిడ్స్ ఎస్ఎన్‌పీ ప్లస్' సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక బీవీనగర్‌లోని ఎస్ఎన్‌పీ ప్లస్ కార్యాలయంలో జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ ఖాదర్‌వలి చేతుల మీదుగా సరుకులను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీతో బాధపడుతున్న వారికి ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు ధనుర్జా, ఐసీడీఎస్ సీడీపీఓ అన్నపూర్ణ, శివనాగరాజు, డేటా మేనేజర్ వరలక్ష్మి, వైఆర్‌జీ కేర్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ హేమేంద్రబాబు, విహాన్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నకు కృతజ్ఞతలు

• వైఎస్సార్‌సీపీ దూదేకుల సంఘు కోస్తాంధ్ర కన్వీనర్ మహమ్మద్



మాట్లాడుతున్న మహమ్మద్

నెల్లూరు(మినీబైపాస్) : నూర్‌బాషా, దూదేకుల కమ్యూనిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆ సంఘు వైఎస్సార్‌సీపీ కోస్తాంధ్ర కన్వీనర్ మహమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ముస్లిం పిల్లల వివాహ సమయంలో రూ.లక్ష ఆర్థిక సాయం అందించడమే కాకుండా మదరసాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన ఘనత కూడా జగనన్నదే అని వివరించారు. దూదేకులాలను కులంపరంగా దూషిస్తే శిక్షార్హులని ప్రభుత్వం జీఓ జారీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆ సంఘు కోస్తాంధ్ర, రాయలసీమ కన్వీనర్లు షేక్.సలీం, డాక్టర్ డి.మస్తానమ్మ, సంఘు నాయకులు ఖాజావలి, షరీఫ్, నాగయ్య, మీరా సాహెబ్ పాల్గొన్నారు.

## ఆదాలకు మద్దతుగా ప్రచారం



నెల్లూరు(బారకాసు) : నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నగరపాలక సంస్థ పరిధిలోని 33వ డివిజన్, నేతాజీనగర్‌లో డివిజన్ ఇన్‌చార్జి బెజవాడ మేఘనాథ్‌సింగ్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీకి ప్రజలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్లు అశోక్‌దాసు, మోషా, నూర్ బాషా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మీరా, రాజా, నారాయణ, సుందరం, నాగేశ్వరరావు, మహిళా నేతలు షాలిని, లక్ష్మి, పొదుపు సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సాయం



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని పొర్లుకట్ట వద్ద కల్పన, రమేష్ దంపతుల పూరిల్లు విద్యుదాఘాతంతో దగ్ధమైంది. దీంతో నిరాశ్రయులైన కుటుంబానికి అమ్మ యూత్ ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం చీరలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులతో పాటు, 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్‌బాబు, కార్తికేయ, శశికిరణ్ పాల్గొన్నారు.

### రేపు జాబ్‌మేళా

నెల్లూరు(మినీబైపాస్): నెల్లూరులోని ఆటోనగర్‌లో ఉన్న ఉపాధి కార్యాలయంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కేవీ రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని కై లాష్‌నాథ్ ఎంటర్‌ప్రైజెస్, శ్రీసిటీలోని రూఫ్‌వెస్ట్ రియల్ ఎస్టేట్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న మేళాకు ఆసక్తిగల అభ్యర్థులు ఆరోజు ఉదయం 10.30 గంటలకు తమ విద్యార్హత ధ్రువీకరణపత్రాలతో హాజరుకావాలన్నారు.

### సీపీఎం నిరసన

నెల్లూరు(వేదాయపాళెం) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఏఏ, ఎన్ఆర్‌సీ, ఎన్‌పీఆర్ చట్టాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఎం నేతలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రషీద్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

### మహిళలకు ఆటల పోటీలు



నెల్లూరు(పొగతోట) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఏపీఎన్‌జీఓ హోమ్‌లో మహిళా ఉద్యోగులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం వ్యాస రచన, వక్తృత్వ, పాటలు, నృత్యం, లెమన్ స్పూన్ పోటీలు జరిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పెంచలరావు, నాయుడు వెంకటస్వామి, బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఆంజనేయవర్మ, వి.కుమార్, పెంచలయ్య, మహిళా విభాగం చైర్‌పర్సన్ చిన్నమ్మ, శారద పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ధ్వజావరోహణ



నెల్లూరు(బృందావనం) : మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ధ్వజావరోహణం, తిరుచ్చి ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పుష్కరిణిలో తీర్థవాది వేడుకగా జరిపారు. తిరుచ్చి ఉత్సవం ఉభయకర్తలుగా మన్నెం జీవన్ శేఖర్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమాలను దేవస్థానం ఈఓ వేణుగోపాల్, ధర్మకర్తల మండలి చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

### కవయిత్రి మొల్లకు ఘన నివాళి



మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ

నెల్లూరు(క్రైమ్) : జిల్లా పోలీసు కార్యాలయంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డితో పాటు ఏఎస్పీ సౌజన్య, పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట) : సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో రూ.వెయ్యి కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులో ఉన్న క్యాంపు కార్యాలయంలో సుమారు రూ.50 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాలను మంత్రి బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో సమయాభావం వల్ల సర్వేపల్లి నియోజకవర్గంలో పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించినట్లు చెప్పారు. వీటిని ఆయా గ్రామాలకు తరలించి ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. అలాగే టీటీడీ నిధులతో నిర్మించనున్న 20 దేవాలయాలకు సంబంధించి శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనులు ఆగవని, అన్ని పనులను పూర్తి చేసి సర్వేపల్లి ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి, ఏఈలు కసనానాయక్, కుమార్‌రెడ్డి, నాగరాజు, కార్తీక్‌రెడ్డి, అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల్లో సంతోషం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎండీ ఖలీల్ అహ్మద్

• సిటీ సమన్వయకర్త ఖలీల్‌అహ్మద్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : జగనన్న ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ నియోజకవర్గ సమన్వయకర్త ఎండీ ఖలీల్‌అహ్మద్ పేర్కొన్నారు. నగరంలోని ఏడో డివిజన్ వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం సీఎం జగనన్న సామాన్యుడైన తనకు కల్పించారని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. జగనన్న అందిస్తున్న సంక్షేమం, ఎమ్మెల్యే అనిల్ చేసిన అభివృద్ధితో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ నేతల అబద్ధపు హామీలను నమ్మవద్దని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే నెల్లూరు సిటీలో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కిన్నెర ప్రేమకుమార్, స్థానిక డివిజన్ ఇన్‌చార్జి కిన్నెర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్‌కు ఘన స్వాగతం



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మేయర్ దంపతులు

నెల్లూరు(బారకాసు) : నెల్లూరు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి బుధవారం ఘన స్వాగతం పలికారు. నగరంలోని పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ వద్ద గవర్నర్‌కు మేయర్ దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## క్షయరహిత సమాజానికి కృషి



మాట్లాడుతున్న వైద్యాధికారులు

నెల్లూరు(అర్బన్) : క్షయ(టీబీ) రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుంధరాదేవి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణాధికారి డాక్టర్ ఖాదర్‌వలి పేర్కొన్నారు. దర్గామిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో టీబీ ముక్త పంచాయితీ, అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ అనే కార్యక్రమంపై డాక్టర్లతో కోర్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో టీబీ కేసులు పెరుగుతున్నాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం టీబీని నివారించేందుకు ప్రజలకు కలిగించాల్సిన అవగాహన గురించి చర్చించారు. కార్యక్రమంలో పల్మనాలజి విభాగాధిపతి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా.అపర్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రేవతి, వివిధ వైద్య విభాగాల హెచ్ఓడీలు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్నను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న కర్తం ప్రతాప్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన సీఎం జగనన్నను మరోసారి గెలిపించుకుందామని 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బాలాజీనగర్‌లోని వికాస్ హైస్కూల్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని నియమించడం సంతోషంగా ఉందన్నారు. మైనారిటీలకు అవకాశం ఇచ్చి, నగర సమన్వయకర్తగా ఖలీల్ అహ్మద్‌ను ఎంపిక చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో బ్రాహ్మణులు అద్దె ఇళ్లలో ఉండేవారని, ఎవరైనా మరణిస్తే కర్మక్రతువులకు ఇబ్బంది పడకుండా సొంత నిధులతో మినీబైపాస్ రోడ్డులో కర్మక్రతువుల భవనం నిర్మించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ శుక్రవారం సాయంత్రం వేణుంబాక విజయసాయిరెడ్డి, ఖలీల్‌అహ్మద్, పి.అనిల్‌కుమార్‌యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు డివిజన్‌లో పర్యటించనున్నారని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.